క్లుప్తంగా

ఘనంగా గంధోత్సవం



విద్యుద్దీప వెలుగులో పెద్ద దర్గా

కడప కల్చరల్ : కడప పెద్దదర్గాలో వెలిసిన హజరత్ దాదా అమీన్‌పీర్ సాహెబ్ ఉరుసు ఉత్సవాల్లో భాగంగా సోమవారం గంధోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ గంధ కలశాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గా గురువుల మజార్ వద్ద సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు, ఫాతెహా చేసి ప్రసాదాన్ని భక్తులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉరుసు, బుధవారం తహలీల్ ఫాతెహా నిర్వహించనున్నారు.

సేవతోనే సంతృప్తి

కడప ఎడ్యుకేషన్ : సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందని కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ చెప్పలి రాజారావు అన్నారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా సోమవారం కడప ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కడప నగర శివార్లలోని సింగపూర్ టైన్‌షిప్‌లో సిమెంట్ రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ టౌన్‌సిప్ ప్రెసిడెంట్ బండి రాఘవరెడ్డి, సెక్రటరీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో సందడి



శిల్పారామంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

కడప కల్చరల్ : కడప శిల్పారామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దేవా డ్యాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ సినీ గీతాలతోపాటు ప్రస్తుతం ప్రాచుర్యం పొందిన పాటలకు చిన్నారులు చేసిన నృత్యాలు వన్స్‌మోర్ అనిపించాయి. ప్రేక్షకులు పదేపదే కరతాళ ధ్వనులు చేసి వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో శిల్పారామం ఏఓ పి.శివప్రసాద్ రెడ్డి పాల్గొని పర్యవేక్షించారు.

నేడు సీపీఎం ఆందోళన

కడప వైఎస్ఆర్ సర్కిల్ : జిల్లాలో వివిధ రంగాల కార్మికులు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా మంగళవారం పూలే సర్కిల్ వద్ద చేపడుతున్న ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో నగర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జమీలా, మహబూబ్ తార తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం



డా. బి. గంగయ్యకు నియామకపత్రాన్ని అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా ఎంబీఏశాఖ సహ ఆచార్యులు డా. బి.గంగయ్య నియమితులయ్యారు. వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్యలు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దూరవిద్య ఉప సంచాలకులు డా.శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్‌గా ఆచార్య రమాదేవి

వైవీయూ తెలుగుశాఖ ఆచార్యులు డాక్టర్ పాలెం రమాదేవిని డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సోమవారం వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యలు ఈమెకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి, ఆచార్య ఎన్. ఈశ్వర్‌రెడ్డి, ఆచార్య గంగయ్య, ఆచార్య పార్వతి పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ఎదుట నిరసన

కడప కార్పొరేషన్ : తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె ఏడు రోజులకు చేరుకుంది. సోమవారం కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ సీనియర్ నాయకులు ఆదాము మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్. రవి, కె. తిరుపాల్, గోపి, ఎస్. కిరణ్, పీసీ సుబ్బయ్య, అజీముద్దీన్, రాముడు, సుంకన్న, నాగయ్య, నాగరాజు, రమాదేవి, పెంచలమ్మ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కడప కార్పొరేషన్ : నూతన సంవత్సర సంబరాలు కడప నగరంలో అంబరాన్నంటాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచే బేకరీలు, స్వీటు షాపులు కిక్కిరిసి పోయాయి. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ తెచ్చి డిప్యూటీ సీఎం అంజద్‌బాషాతో కట్ చేయించి ఒకరినొకరు తినిపించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనతో కేక్‌లు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

■ ఏపీఎస్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీరు ఎస్. రమణ, నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు సూరజ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, శివకుమార్, ఆర్‌ఓలు విజయ్ భాస్కర్ గౌడ్, కన్నయ్య, ఆర్‌ఐలు విశ్వనాథరెడ్డి, షరీఫ్‌లు డిప్యూటీ సీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

■ బలిజ సంఘ నాయకులు నారాయణస్వామి రాయల్, మాజీ మున్సిపల్ చైర్మన్ హరీంద్రనాథ్, ఎస్వీ రాము తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

■ ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, పార్టీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, తోటక్రిష్ణ, బంగారు నాగయ్య యాదవ్, ఏ. బాలక్రిష్ణారెడ్డి, సీహెచ్ వినోద్ కుమార్, మధు, మునిశేఖర్ రెడ్డి, పస్తం అంజి, షఫీవుల్లా, కార్పొరేటర్లు బాల స్వామిరెడ్డి, షఫీ, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ ఫంక్షన్ హాలులో..

కడప నగరం అప్సర థియేటర్ వద్దనున్న అపూర్వ ఫంక్షన్ హాలులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ కె. సురేష్ బాబుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలు కప్పి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

■ 13వ డివిజన్ కార్పొరేటర్ ఎం. రామలక్ష్మణ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ తెచ్చి మేయర్‌తో కట్ చేయించి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, కె. రాజశేఖర్‌రెడ్డి, మల్లికార్జున కిరణ్, ఆర్‌వీ రమణ, శ్రీరంజన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాణా ప్రతాప్, కోలా కొండయ్య, గంగరాజు, కేసీఆర్, లక్ష్మీ నారాయణ, నారాయణమ్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్, కార్పొరేటర్లు ఎం. సుబ్బారెడ్డి, మల్లికార్జున, కె. బాబు తదితరులు మేయర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి కేకులు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

■ కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన పులివెందులకు వెళ్లి ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు అఫ్జల్‌ఖాన్ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబులకు శుభాకాంక్షలు తెలిపారు.

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డిలు కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం అందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అకడమిక్‌గా, పరిశోధనల పరంగా విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందాలన్నారు. సమిష్టిగా విశ్వవిద్యాలయాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు శ్రమిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు విభాగాల డీన్‌లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కడప వైఎస్ఆర్ సర్కిల్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో నూతన సంవత్సర కేక్ కట్ చేశారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్ర ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగసుబ్బారెడ్డి, వేణుగోపాల్, కెసీ బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీపీ ఆధ్వర్యంలో..

నగరంలోని ఆర్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకులు మగ్బూల్‌బాష, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజా రవాణాధికారికి ఘన సన్మానం

కడప కోటిరెడ్డిసర్కిల్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజా రవాణాధికారి గోపాల్ రెడ్డిని సోమవారం కార్మిక పరిషత్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అలాగే ఆర్టీసీ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, మాధవిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక పరిషత్ నాయకులు పీవీఎస్ నారాయణ, రాజేంద్రారెడ్డి,కిషోర్ బాబు, ఖాజా పీర్, తిమ్మారెడ్డి, మల్లికార్జున, సివి రమణ, చంద్రశేఖర్, జి. శ్రీధర్ , భాష తదితరులు పాల్గొన్నారు.

■ కడపకు చెందిన సంఘ సేవకులు సలావుద్దీన్ సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జిల్లా ఎస్పీ సిద్ధార్థకౌశల్, మున్సిపల్ కమిషనర్ సూర్యసాయిప్రవీణ్‌చంద్, డీఎస్పీ షరీఫ్, ఆర్డీఓ మధుసూదన్‌తోపాటు పలువురు సీఐలను కలిసి కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కడప కార్పొరేషన్: డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో కేకును కట్ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా



కడప కార్పొరేషన్ : అపూర్వ ఫంక్షన్ హాలులో కేక్‌ను కట్ చేస్తున్న మేయర్ సురేష్ బాబు

పెన్షనర్ల సంఘం కార్యాలయంలో..

కడప ఎడ్యుకేషన్ : కడప నగరంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, సెక్రటరీ బాలయల్లారెడ్డి, ఉపాధ్యక్షులు రంగనాయకులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎంకు అంజాద్‌బాష, డీటీఓ వెంకటేశ్వర్లు, ఉప ఖజానాధికారి రవి, అనిల్ కుమార్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

■ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి, ఆర్జేడీ వెంకట క్రిష్టారెడ్డి, డీఈఓ రాఘవరెడ్డిలకు పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మెన్ కొండూరు శ్రీనివాసరాజు, భారత స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. సోమవారం కడపలో వారిని కలిసి పూలగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు వెంకటసుబ్బయ్య, ఏబీ రాజు, వారాల శ్రీనివాస్, అదిల్ బాష, కులశేఖర్‌రెడ్డి, లక్ష్మి రమణయ్య, లక్ష్మీకర్, హెచ్‌ఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

■ కందుల గ్రూపు విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం కేఎస్ఆర్ఎం కళాశాలలో కేఎస్ఎన్ఆర్ ఘాట్ వద్ద కళాశాల కల్చరల్ విభాగం ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ఎస్‌మూర్తి, కేఎల్ఎం ప్రిన్సిపాల్ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నూతన సంవత్సర సందడి

కడప కల్చరల్ : నూతన సంవత్సరానికి కడప వాసులు ఘనంగా స్వాగతం పలికారు. విందులు, వినోదాలతో ఆనందంగా గడిపారు. స్వచ్ఛంద సంస్థలు తమ సభ్యులతో కలిసి కేక్ కట్‌చేసి కొత్త ఆశయాలతో, ఆదర్శంగా ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నారు. స్థానిక బుడగజంగం కాలనీలోని న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, వృద్ధులు, వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.

■ నగరంలోని సీఎస్ఐ చర్చి, ఆరోగ్యమాత చర్చి, క్యాథడ్రల్ చర్చితోపాటు పలు స్వతంత్ర్య చర్చిలలో కూడా క్రైస్తవ గురువుల ఆధ్వర్యంలో విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సరం సుఖ శాంతులు ఇవ్వాలని కోరారు.

■ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలు వ్యాపార సంస్థలను ప్రారంభించారు. ఇల్లు, ఇంటి నిర్మాణం తదితర శుభకార్యాలకు శంకుస్థాపన చేశారు. ఉద్యోగులు తమ శాఖల అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలను ఈ సందర్భంగా కనుల పండువగా అలంకరించారు.



కడప ఎడ్యుకేషన్ : డిప్యూటీ సీఎంను సన్మానిస్తున్న పెన్షనర్ల సంఘ నాయకులు

■ ప్రజలు ఉదయం నుంచి కుటుంబ సమేతంగా సమీపంలోని దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. నగరంలోని పార్కులన్నీ సాయంత్రం జనంతో కిటకిటలాడాయి. పలు పాఠశాలల్లో ప్రత్యేకంగా వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుని నూతన సంవత్సర ప్రారంభాన్ని ఆనందంగా గడిపారు.

రిమ్స్ ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు

కడప కోటిరెడ్డిసర్కిల్ : నూతన సంవత్సరం సందర్భంగా కడప నగర శివారులోని ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖను కళాశాలలోని వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, వైద్యులు, వైద్య సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడీలు డాక్టర్ సునీల్ చిరువెళ్ళ, డాక్టర్ రామ మనోహర్ రెడ్డి, మానసిక వైద్యశాల డాక్టర్ వెంకటరాముడు, వైద్య అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రిన్సిపాల్ సురేఖకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైద్యులు, సిబ్బంది



వైవీయూ : కేక్ కట్ చేస్తున్న వీసీ చింతా సుధాకర్ , రిజిస్ట్రార్ తదితరులు



కడప ఎడ్యుకేషన్: ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలియచేస్తున్న పీఆర్‌టీయూ, ఉపాధ్యాయ సంఘ నేతలు



కడప వైఎస్ఆర్ సర్కిల్: సీపీఐ కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న జిల్లా కార్యదర్శి చంద్ర

నగరానికి చేరిన అయోధ్య అక్షింతలు

కడప కల్చరల్ : అయోధ్య కోసం భక్తులు రూపొందించిన అక్షింతలు సోమవారం కడప నగరానికి చేరాయి. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీ కోదండ రామాలయానికి చెందిన భక్తుల బృందం నగర శివార్లలో ఇతర ప్రాంతాల నుంచి తెచ్చిన అక్షింతలను స్వీకరించి నగరంలోని మహావీర్ సర్కిల్‌లోగల శ్రీ సుబ్రమణేశ్వరస్వామి ఆలయం వద్దకు తీసుకు వచ్చారు. భక్తులు చెన్నకృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీరంజన్‌రెడ్డి తదితరులు వాటికి పూజలు నిర్వహించి అక్షింతగల పల్లేలను ఊరేగింపుగా రామాలయానికి చేర్చారు. వాటికి విశేష పూజలు నిర్వహించి హౌసింగ్‌బోర్డుతోపాటు సమీప ప్రాంతాల్లో హిందూ గృహాలలో పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.



అయోధ్య అక్షింతలను తీసుకు వస్తున్న భక్తులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కమలాపురం: కమలాపురంలోని బాలయోగి గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయి కర్లింగ్ పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపల్ తులశమ్మ తెలిపారు. 9వ తరగతికి చెందిన బి.దీక్షిత, సి.చందన ప్రియ, ఎన్.పూజితలు ఇటీవల నెల్లూరులో జరిగిన అండర్–17 విభాగం కర్లింగ్ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు జమ్ము–కాశ్మీర్‌లోని గుల్‌మార్గ్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ వివరించారు. సోమవారం ముగ్గురు విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందించారు.

కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కడప ఆర్డీఓ మధుసూదన్ తెలిపారు. సోమవారం కడప నగర పరిధిలోని అమ్మ ఒడి ఆశ్రమంలో చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలోని చిన్నారులు తమకు ఎవరూ లేరని బాధపడకుండా ముందుకు సాగాలన్నారు. అనంతరం ఆర్డీఓ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోం నిర్వాహకులు, చిన్నారులు పాల్గొన్నారు.



అమ్మ ఒడి చిన్నారులతో ఆర్డీఓ మధుసూదన్

క్యాలెండర్ ఆవిష్కరణ

కడప సెవెన్‌రోడ్స్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను జెడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి ఇతర ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన క్యాలెండర్‌లో ఉద్యోగులకు సంబంధించిన అనేక అంశాలు ఉన్నాయని వివరించారు. ప్రతి ఉద్యోగి క్యాలెండర్ భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు లంకా మల్లేశ్వర రెడ్డి, రంగచార్యులు, సి. శ్రీనివాస రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం ఆధ్వర్యంలో..

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైద్య విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ కె. సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డిలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విభాగం నాయకులు కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి వారణాసి ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డా. ఐ. శివానాయక్, నగర అధ్యక్షుడు డా. సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పెంచలయ్య, కార్యదర్శి మధు పాల్గొన్నారు.

రూటా ఆధ్వర్యంలో..

కడప ఎడ్యుకేషన్ : రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) ఆధ్వర్యంలో ముంద్రించిన క్యాలెండర్, డైరీలను సోమవారం డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, హరూన్ బజాజ్ అధినేత అహమద్ బాషాలు రూట నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజాద్‌బాష మాట్లాడుతూ ఉర్దూ భాషాభివృద్ధికి, ఉర్దూ పాఠశాల, కళాశాలల స్థాపనకు, ఉర్దూ ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి రూట సంఘం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రూట వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, ఎస్ఆర్ఐ ఇలియాస్, రూట రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు సత్తార్‌ఫైజీ, రాష్ట్ర సమన్వయకర్త మహమ్మద్ అయ్యూబ్, రాష్ట్ర కన్వీనర్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం –2024కు సంబంధించిన నూతన క్యాలెండర్‌ను సోమవారం కడప ఇంటర్ ఆర్‌జేడీ కార్యాలయంలో ఆర్‌జేడీ రవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి, సెక్రటరీ చెప్పలి రాజారావు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నూర్జహాన్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో..

ఎస్టీయూ నూతన సంవత్సరానికి సంబంధించిన డైరీ, క్యాలెండర్‌ను డీఈఓ రాఘవరెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎస్టీయూ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన ఇలియాస్‌బాష, నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డి, ఆర్థిక కార్యదర్శి రామమోహన్‌లకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి కంభం బాలగంగిరెడ్డి, మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, రవిశంకర్‌రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, మహబూబ్‌బాష, శివారెడ్డి, జనర్ధాన్‌రెడ్డి, సాధిక్ తులసీదర్, ప్రకృద్దీన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కడప వైఎస్ఆర్ సర్కిల్ : పోస్టల్ ఉద్యోగుల సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వెంకటసుబ్బయ్య, పురుషోత్తం, విజయభాస్కర్, సుబ్బరాయుడు, ప్రభాకర్, సత్యబాబు, నారాయణ, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.



కడప సెవెన్‌రోడ్స్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈఓ సుధాకర్‌రెడ్డి, ఇతర అధికారులు, అధికారులు



కడప వైఎస్ఆర్ సర్కిల్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్, అధికారులు



కడప కార్పొరేషన్ : వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా



కడప ఎడ్యుకేషన్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇంటర్ ఆర్‌జేడీ రవి, అధ్యాపకుల సంఘ నాయకులు

ఆలయాలలో ప్రత్యేక పూజలు

కడప కల్చరల్ : తిరుమలేశుని తొలి గడప దేవునికడపలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా కనిపించింది. సోమ వారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి భక్తులను దర్శనాలకు అనుమతించారు. ఉదయం 10.30 గంటల వరకు దర్శనం కోసం వచ్చిన భక్తుల సంఖ్య చాలా తక్కువగా కనిపించినా ఆ తర్వాత క్రమంగా భక్తుల సంఖ్య పెరిగింది. మధ్యాహ్నం 2.00 గంటలవరకు రద్దీగానే కనిపించింది. దర్శనాలు రాత్రి 8 గంటల వరకు కొనసాగాయి.

ఇంకా పలు ఆలయాల్లో..

కడప నగరంలోని గడ్డిబజారు శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అర్చకులు విజయ్‌భట్టర్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. శివాలయంలో కూడా విశేష పూజలు కొనసాగాయి. కో ఆపరేటివ్ కాలనీలోగల శ్రీ షిరిడిసాయిబాబా దేవాలయంలో ఉదయం మూలమూర్తికి అభిషేకాలు, అనంతరం అలంకారం చేసి భక్తుల దర్శనాలకు అనుమతించారు. స్థానిక పాత బస్టాండులోని శ్రీ గాలిదేవర ఆంజనేయస్వామి ఆలయంలో విశేష అలంకారం చేశారు. అనంతరం ఆకుపూజ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్ వద్దగల ఆంజనేయస్వామి ఆలయంలో కూడా భక్తులు తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున బారులు తీరి స్వామిని దర్శించుకున్నారు. నగరంలోని పలు దేవాలయాల్లో నూతన సంవత్సర సందర్భంగా పూజలు చేశారు.